కొత్త చట్టాలను ఉపసంహరించాలి


మాట్లాడుతున్న ఎస్.భూమయ్య

పంజాగుట్ట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం సహకార రంగంపై తీసుకొచ్చిన చట్టాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసేవిగా ఉన్నాయని, ఈ చట్టాలలో ఉన్న సెక్షన్లను వెంటనే ఉపసంహరించాలని సహకార ధర్మపీఠం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.భూమయ్య డిమాండ్ చేశారు. ప్రాథమిక సహకార సంఘాలు ప్రభుత్వ సంస్థలు కాదని, ప్రత్యేక సంస్థలని ఇందులో షేర్లు రైతులవే నన్నారు. కానీ ప్రైవేటు సంస్థలకు కూడా సభ్యత్వం ఇచ్చి సహకార వ్యవస్థను రూపుమాపాలని కేంద్రం చూస్తోందన్నారు. ఈనెల 29 నుంచి ఏపీలో, ఫిబ్రవరి 5 నుంచి యూపీలో యాత్ర చేపడుతున్నామన్నారు. కొత్త చట్టాలలో ఉన్న సెక్షన్లను ఉపసంహరించే వరకు పోరాటం చేస్తామన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏడీఈ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఉదయం 11.30 గంట వరకు 11 కేవీ పంజాగుట్ట సాయిబాబా ఆలయం ఫీడర్ పరిధిలోని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట వరకు 11 కేవీ యూసుఫ్‌గూడ స్టేట్‌హోమ్ ఫీడర్ పరిధిలోని, ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు 11 కేవీ పంజాగుట్ట ఫీడర్ పరిధిలోని, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11కెవి సారథి స్టూడియో ఫీడర్ పరిధిలోని,మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు 11 కేవీ నాగార్జున హిల్స్ ఫీడర్ పరిధిలోని, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ శాలివాహననగర్ ఫీడర్ పరిధిలోని, మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ వెంకటేశ్వర హిల్స్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

● గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ డీఎస్ఎం కాలనీ, బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ ఫీడర్ల పరిధిలోని, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 11 కేవీ వనమాల రెసిడెన్సీ, మైత్రివనం ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు


నోటీసు అంటిస్తున్న రెవిన్యూ సిబ్బంది

బోరబండ, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఖైరతాబాద్ తహసీల్దార్ మహ్మద్ నయీముద్దీన్ హెచ్చరించారు. సోమవారం బోరబండ సైట్-3 పీజేఆర్ క్రీడామైదానం ప్రక్కన గల ప్రభుత్వ స్థలం కోర్టు పరిశీలనలో ఉందని, కొంతమంది ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తహసీల్దార్ తెలిపారు. కోర్టు ఉత్తర్వుల మేరకు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇచ్చామన్నారు. వారు స్పందించే తీరును బట్టి కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపడుతామన్నారు.

దూర విద్యావిధానం ద్వారా నాణ్యమైన విద్య

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక విశ్వవిద్యాలయాలు నాణ్యమైన పాఠ్యాంశాలకు కట్టుబడి ఉంటూనే ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె సీతారామరావు అన్నారు. వర్సిటీ సెంటర్ ఫర్ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ ఆధ్వర్యంలో 'ఔట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్' అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల సెమినార్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో భాగంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ అధ్యాపకులు ఎప్పటికప్పుడు నూతన పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏవీఎన్ రెడ్డి, ఇగ్నో స్టాఫ్ ట్రైనింగ్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంతోష్ పాండా, సీఎస్‌టీడీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ ఆనంద్ పవార్, సికా మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి మధుసూధన్‌రెడ్డి, డాక్టర్ శ్రీదేవితోపాటు వివిధ విభాగాల డీన్‌లు, శాఖాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

జలమండలి ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, జనవరి22 (ఆంధ్రజ్యోతి): జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్ (జేఈఏ) నూతన సంవత్సర డైరీని వాటర్‌బోర్డు ఎండీ సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎండీ పాల్గొని డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, డైరెక్టర్లు అజ్మీరా కృష్ణ, శ్రీధర్ బాబు, వీఎల్ ప్రవీణ్ కుమార్, రవి కుమార్, జేఈఏ అధ్యక్షుడు రాజశఖర్, జనరల్ సెక్రటరీ హరి శంకర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

● వాటర్‌బోర్డులో ఉద్యోగులకు పదోన్నతి

వాటర్‌బోర్డులో ఐదుగురు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. బోర్డు పరిధిలో వివిధ విభాగాల్లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో)గా పనిచేస్తున్న ఒకరికి అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ గా.. టెక్నికల్ గ్రేడ్-2గా పనిచేస్తున్న నలుగురికి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పించారు. ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో సీజీఎం (పీఅండ్‌ఏ) మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రమోషన్ పొందిన ఐదుగురు ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు.

ఐఏఎస్ క్వార్టర్స్‌లో చెట్లు నరికివేత

బంజారాహిల్స్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఐఎస్ క్వార్టర్స్‌లోకి ప్రవేశించి చెట్లను నరికివేసిన దుండగులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్‌రోడ్డు నెంబరు 10 జహీరానగర్‌లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను కొట్టడం సెక్యూరిటీ సిబ్బంది గమనించారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయారు. దీంతో విషయాన్ని ఏఈఈకి సమాచారం ఇచ్చారు. ఆయన అటవీ శాఖ అధికారులతో పాటు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులు చేసిన చర్య వల్ల ఓ చెట్టు పడిపోవడానికి సిద్ధంగా ఉందని దీన్ని వల్ల క్వార్టర్స్‌లో ఉన్న వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్‌తో ఉడాయించిన ఓలా రైడర్

బంజారాహిల్స్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): వినియోగదారుడి సెల్‌ఫోన్‌తో ఉడాయించాడో ఓలా రైడర్. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మహారాష్ట్రకు చెందిన షకీల్ అహ్మద్ ఇంటీరియర్ పని చేస్తుంటారు. ఈ నెల 20న గోషామహల్‌కు వెళ్లి ఇంటీరియర్ సామాను కొనుగోలు చేసి ఆటోలో ఇంటికి తరలించాడు. ఆతర్వాత తాను ఓలా బైక్ బుక్ చేసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 1కి చేరుకున్న తరువాత ద్విచక్ర వాహనం దిగి తన సెల్‌ఫోన్ వాహనంపై పెట్టి రైడర్‌కు డబ్బు చెల్లించాడు. అ తరువాత ఆటో డ్రైవర్‌తో మాట్లాడుతుండగా ఓలా రైడర్ సెల్‌ఫోన్‌తో అక్కడి నుంచి పారిపోయాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో హుండీ చోరీ

యూసుఫ్‌గూడ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో రామాలయం ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసేందుకు దేవాలయం శుభ్రం చేసేందుకు చూడగా ఆలయంలో హుండీ చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యూసుఫ్‌గూడ జవహర్‌నగర్‌లోని శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంను శుభ్రం చేసేందుకు ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ తదితరులు వచ్చారు. అక్కడ హుండీ కనిపించలేదు. దీంతో సీసీ కెమెరా తనిఖీ చేయగా ఈనెల 19వ తేదీ రాత్రి 11.30 గంటలకు ఉత్తర ద్వారం నుంచి ఓ వ్యక్తి వచ్చి దొంగిలించినట్లు తెలిసింది. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారుగా రూ.70వేల నుంచి లక్షరూపాయల విలువ వరకు ఉండొచ్చని ఫిర్యాదులో తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాంధీ వర్ధంతి ఏర్పాట్లను పూర్తి చేయాలి: కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): లంగర్‌హౌజ్‌లోని బాపూ ఘాట్‌లో ఈనెల 30న జరిగే మహాత్మాగాంధీ వర్ధంతి ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు వివరించారు.


ఫిలింనగర్‌లో పర్వతాంజనేయ ఆలయంలో సీతారామ లక్ష్మణుల విగ్రహాల ప్రాణప్రతిష్ఠ నిర్వహిస్తున్న అర్చకులు


శ్రీనగర్‌కాలనీ విజయ శంకర దేశిక వేద పాఠశాలలో కనులపండువగా సీతారాముల కల్యాణం


ఖైరతాబాద్‌లో శ్రీరామ మహాయజ్ఞంలో భాగంగా సామూహిక హోమం నిర్వహిస్తున్న భక్తులు

ఆధ్యాత్మిక శోభ

వాడవాడలా జైశ్రీరాం నినాదాలు
ఆలయాల్లో కిక్కిరిసిన భక్తులు
శ్రీరాముడి కల్యాణాలు
వెలిగిన శ్రీరామ జ్యోతులు

(జోన్‌బృందం - ఆంధ్రజ్యోతి)

వాడవాడలా జైశ్రీరాం నినాదాలు. ఎటుచూసినా కాషాయజెండాలు, తోరణాలు కనువిందు చేశాయి. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఖైరతాబాద్, బంజారాహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నియోజకవర్గాల పరిధిలోని అన్ని ఆలయాల్లో పూజలు, సీతారాముడి కల్యాణాలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు. సాయంత్రం శ్రీరామ జ్యోతులు వెలిగించారు.


సీతారామ ఆలయంలో భక్తి కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు, పూజలో కమిటీ పెద్దలు


ఎస్పార్టీ నగర్ పూజలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


సనత్‌నగర్ డివిజన్ సుభాష్‌నగర్, తులసీనగర్, ఉదయ్‌నగర్ ఆలయాల్లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా వాడవాడల్లో పండగ జరుపుకున్నారు. ఖైరతాబాద్‌లో సోమవారం రాత్రి ప్రతీ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి దీపారాధన చేసి జైశ్రీరాం అంటూ నినాదా లు చేశారు. ఖైరతాబాద్ ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి ఎన్టీఆర్ మార్గంలోని హనుమాన్ ఆలయం వరకు సీతారాముల వారి పల్లకీ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందిరానగర్ కాలనీలో బీజేపీ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్ ఆధ్వర్యంలో 2,116 దీపాల ఆరాధన చేశారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలకు పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.


ఇందిరానగర్‌కాలనీలో బీజేపీ నేత ఆదర్శ్ వంశీకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2,116 దీపారాధనలో భక్తులు


చికెన్ సెంటర్ గల్లీలో బాలరాముడి విగ్రహం ప్రతిష్ఠ సందర్భంగా పూజలు నిర్వహించిన భక్తులు


రాజీవ్‌నగర్ కాలనీలో ప్రత్యేక పూజల్లో ఏపీ పట్నాయక్, ఎస్ఎస్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వినయ్‌సాగర్


వెంగళరావునగర్ టీ-జంక్షన్‌లో శ్రీరాముడి పూజలో కాలనీవాసులు


ఫిలింనగర్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి, మామిడి నర్సింగరావు


అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠకు హాజరైన చింతల రామచంద్రారెడ్డి దంపతులు


ప్రతాప్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ కవితారెడ్డి, టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు శివమాదిగ


ఫిలింనగర్ దైవసన్నిధానంలో కోదండరాముడి ఊరేగింపులో మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ


జక్ కాలనీ గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివయాదవ్, చక్రధర్‌యాదవ్, గంగాధర్‌గుప్తా, శ్రీనివాస్‌యాదవ్, ఉదయరాజు, పట్టాభి, నాగమల్లేశ్వరరావు


అమీర్‌పేట సారథి స్టూడియోలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జాతీయ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ సెక్రటరీ(ఓఆర్‌జి) పి.వి.రవిశేఖర్ రెడ్డి

బాస్కెట్‌బాల్‌లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ


బెస్ట్ ప్లేయర్‌గా ప్రథమ స్థానంలో నిలిచిన దివ్య

యూసుఫ్‌గూడ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ హైటెక్స్‌లోని గేమ్‌పాయింట్ వద్ద బాస్కెట్ బాల్ కోచ్‌లు నవీన్, ఇమ్రోజ్‌లు నిర్వహించిన క్లాస్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో యూసుఫ్‌గూడ మహాత్మాగాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ కేటగిరీలో నిర్వహించిన ఈ బాస్కెట్ బాల్ పోటీలలో అండర్ 8 కేటగిరీలో మొదటి స్థానం, అదే విధంగా అండర్-16 కేటగిరీలో మొదటి స్థానం ఎంజీఎం స్టూడెంట్స్ గెలుచుకున్నారు. విజేతలను పాఠశాల ఛైర్మన్ ఎంఎం నాయుడు, ప్రిన్సిపల్ కిరణ్‌నాయుడు, పాఠశాల ఇన్‌చార్జి సబిత, కోచ్ ఇమ్రోజ్ షరీఫ్ విద్యార్థులను అభినందించారు.

31న తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహం ఆవిష్కరణ

గచ్చిబౌలి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా గాయకుడు గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ కంచె ఐలయ్య డిమాండ్ చేశారు. గద్దర్ జయంతిని పురస్కరించుకుని గద్దర్ గళం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31న తెల్లాపూర్ గ్రామంలో ఆయన విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి విగ్రహావిష్కరణ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కంచె ఐలయ్య మాట్లాడుతూ.. గద్దర్ పాట ద్వారా పోషించిన పాత్ర అద్వితీయమైనదని, అలాంటి కళాకారుడిని ప్రభుత్వం గుర్తించాలన్నారు. గద్దర్ గళం ఆర్గనైజేషన్ ప్రతినిధి సత్తయ్య మాట్లాడుతూ గద్దర్‌కు తెల్లాపూర్ గ్రామంతో ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. విగ్రహావిష్కరణకు మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర నర్సింహ, కంచె ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, గద్దర్ కుమార్తె వెన్నెల హాజరవుతారని తెలిపారు.

ప్రజావాణిలో 27 దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో 27 మంది దరఖాస్తులు అందజేశారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించారు.

ప్రత్యంగిర మహాయాగంతో లోక కల్యాణం

సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి

కవాడిగూడ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కోటి ప్రత్యంగిర మహాయాగంతో లోక కల్యాణం జరుగుతుందని, నవగ్రహాల కల్యాణంతో అన్ని రకాల అరిష్టాలు తొలగి భక్తులకు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని సిద్ధేశ్వరానంద భారతి మహా స్వామి పేర్కొన్నారు. అయోధ్య శ్రీరామమందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ జరగడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరామజపం ఆలపించాలని సూచించారు. ఎన్‌టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి ప్రత్యంగిర మహాయాగం రెండో రోజు సోమవారం నవగ్రహాల కల్యాణం, హోమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రమ్యానంద భారతి స్వామి, పీఠం కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.


నవగ్రహ పూజలు చేస్తున్న వేద పండితులు

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం


గవర్నర్‌కు చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్‌కుమార్

అఫ్జల్‌గంజ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి హైదరాబాద్ సర్కిల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ రూ.34,16,750 విరాళాలు అందించారు. ఈ చెక్కును సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేశ్‌కుమార్, డీజీఎం జితేంద్రకుమార్ శర్మ, లెఫ్టినెంట్ కేడర్ అత్యుల ఆనంద్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందజేశారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా తాము విరాళాన్ని యుద్ధవీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువుల సంక్షేమానికి అందజేశామన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL
I.A.No.602 Of 2023
IN
I.A.no.757 of 2015
IN
O.S.No.521 of 2015
Between: G.Narsaiah& Others.....
Petitioners/Plaintiffs
AND
Motilal Surana (died Per Lrs) & Others.....
Respondents/Defendants
To
6.MirzaAfsarBaid S/o.MirzaHussainiBaig, Aged about 50 yrs, Occ; Business, 7. SmtRashida Sultana, W/o.Dr.Z.R.Abassi D/o. LatemirzaHussainiBaig Aged about 60 yrs, Occ; Household 8. SmtKaneez Fatima W/o.Naseeruddin, D/o.LateMirzaHushainiBaig, Aged about 60 yrs, Occ; Household, R/o. HIM O283/A,NewMalakpet, Hyderabad. 9. Smt.Sobha Rani W/o. Lonchand Jain Aged 48 yrs, Occ; Household, 10. Smt.Taradevi W/o.Kishore Chand Jain, Aged about 45 yrs, occ; Household,11. Smt.RatnabaiW/o Anil Jain Aged about 43 yrs, Occ; Household, 12. Smt.Saritha W/o.Vinay Jain, Aged about 40 y rs, Occ; Household, 13. Smt.Shaskala W/o.Mahender Jain Aged about 38 yrs, Occ; Household, 14.Smt.Chandrakala W/o.Ramchand Jain Aged about 35 yrs, Occ; Household, R/o. H.No.5-9-22/74/1, Aadarsh Nagar, BrialMandir Street, Hyderabad
......Respondents/Defendants
Please take notice that the above I.A. is filed by G.Narasiah& others for restoration of I.A.no.757 of 2015 in O.s.No.521 of 2015 dismissed for default. You are hereby called upon to present before the above said court at 10.30 A.M. on 2nd February 2024 either in person or through Advocate to answer the E.P. failing which the court may proceed further in accordance with law on the basis of the records available in granting the relief claimed.
(BY ORDER OF THE COURT)
H.Bal Reddy, Advocate, Flat No.201, Reliance Nest Apt, Himayat Nagar, Hyderabad-01

'ఐ పాక్టో' జాతీయ అధ్యక్షుడిగా డా.రత్న ప్రభాకర్ ఎన్నిక


రత్న ప్రభాకర్

చార్మినార్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత యూనివర్సిటీ, కాలేజ్ టీచర్ల సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్ యూసీటీఓ) జాతీయ ఉపాధ్యక్షునిగా ప్రభుత్వ సిటీ కళాశాల వాణిజ్య విభాగం అధ్యక్షులు డా.జె.రత్న ప్రభాకర్ వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. ఈ నెల 19 నుంచి 21 వరకు కాన్పూర్‌లో జరిగిన అఖిల భారత అధ్యాపకుల సదస్సులో రత్న ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంఘ 33వ జాతీయ సభలు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగాయి. ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన యూనివర్సిటీ, కాలేజ్ ప్రొఫెసర్లు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర అధ్యాపక సంఘ అధ్యక్షులుగా రత్న ప్రభాకర్ విశేషమైన సేవలందించారు. డా.రత్న ప్రభాకర్‌ను కళాశాల అధ్యాపక వర్గం అభినందించింది.

మన రామరాజ్యం పార్టీ ఆవిర్భావం


ఆవిర్భావ పోస్టరును ఆవిష్కరిస్తున్న రచయిత డా.ముదిగొండ శివప్రసాద్ తదితరులు

పంజాగుట్ట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక, తదితర అన్ని రంగాల్లో నైతికత లోపించిందని ప్రముఖ రచయిత, చరిత్రకారుడు డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మన రామ రాజ్యం పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పోస్టరును పార్టీ అధ్యక్షుడు ఎం.కె.ఎస్.దానేష్, ప్రధాన కార్యదర్శి జి.శ్రీదేవిరాజ్, కోశాధికారి జి.శ్రీనివాసరావు, ఇండియా ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.బి శ్రీధర్, పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సాంస్కృతిక పునరుజ్జీవం, జాతీయవాద ప్రతిపాదన కోసం అయోధ్యలో శ్రీరాంలల్లా విగ్రహ ప్రతిష్ఠాపన రోజున పార్టీని పెట్టడం అభినందనీయమని డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ అన్నారు. వేల సంవత్సరాలుగా జాతిని చైతన్యం చేసిన మహా పురుషుడు, భారత జాతికి ఆత్మ శ్రీరాముడని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడడానికే పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ అధ్యక్షుడు ఎం.కె.ఎస్.దానేష్ అన్నారు. ఈ సమావేశంలో గాంధీ, నారాయణరావు, దేవేందర్, కాటం నర్సింహయాదవ్, వెంకటస్వామి, మృదుల, మధుసూదన్, శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364


హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


పూజా కార్యక్రమాల్లో ఈటల రాజేందర్ తదితరులు


ఎస్ఆర్‌నగర్‌లోని తన నివాసం ఎదుట అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన


వీరాంజనేయ ఆలయంలో పూజల్లో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరీ శ్రీహరి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వంకమామిడి ప్రవీణ్ తదితరులు

అంతా రామమయం


శోభాయాత్రలో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్


బోర్డు మెంబర్ రామకృష్ణ, బీజేపీ కంటోన్మెంట్ నాయకుడు శ్రీగణేష్, వేదపండితులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు

- ఆలయాల్లో పూజలు, వీధుల్లో ర్యాలీలు
- స్వీట్లు, ప్రసాదాల పంపిణీ
- ప్రత్యేక తెరలపై బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ వీక్షణ

సికింద్రాబాద్/ కంటోన్మెంట్ / సనత్‌నగర్ / జోన్ బృందం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా లష్కర్ భక్తిపారవశ్యంతో ఓలలాడింది. సికింద్రాబాద్, కంటోన్మెంట్ సనత్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలు రామనామంతో మార్మోగాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రామాలయాలు, హనుమంతుడి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు బారులుదీరారు. పలు ఆలయాల వద్ద అన్నదానం, ప్రసాదాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రత్యేక తెరలు, ఎల్ఈడీలు ఏర్పాటు చేసి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను తిలకించారు.


సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో పూజల్లో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి తదితరులు


పూజల్లో గోపాలపురం ప్రకాష్, గిర్మాపురం భాస్కరాచారి, బోవాల శ్రీనివాస్‌చారి, బొరంపేట వీరాచారి, కార్వాన్ వీరాంజనేయులు తదితరులు


మారేడ్‌పల్లిలో ఎల్ఈడీ తెరపై ఏర్పాటు చేసిన అయోధ్య ప్రతిష్ఠ వేడుకలను లైవ్ ద్వారా తిలకిస్తున్న భక్తులు


బౌద్ధనగర్ కమ్యూనిటీ హాలు నుంచి రాజస్థానీల ర్యాలీ


రసూల్‌పురాలో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్


సీతారామ ఆంజనేయస్వామి వేషధారణలో చిన్నారులు


శ్రీనివాసనగర్‌లో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు


నామాలగుండు వీరాంజనేయస్వామి ఆలయంలో ఆలయ మాజీ చైర్మన్ కాచం రాము తదితరులు


ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు


ప్రసాదాన్ని పంచుతున్న ఆలయ సభ్యులతో జంపన్న ప్రతాప్


పూజల్లో శ్రీధర్, స్వామి తదితరులు


నేతాజీనగర్ వద్ద నృత్యాలు చేస్తున్న మహిళలు


బోలక్‌పూర్‌లోని ఆంజనేయ ఆలయంలో హాజరైన ఆలయ కమిటీ సభ్యులు, ఇతర భక్తులు


తుకారాంగేట్ నల్లపోచమ్మ ఆలయంలో బీజేపీ అడ్డగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, నరేందర్, సాయిబాబా, సాయన్న, కళావతి, ఉదయ్, చింటు


శోభాయాత్రలో విజయ్ సురానా తదితరులు


సాయిపద్మజ కాలనీలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు


చిన్నారుల వేషధారణ


సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయుని వేషధారణలతో ఊరేగింపు నిర్వహిస్తున్న టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు


సనత్‌నగర్ జయభారతి చౌరస్తాలో పూజా కార్యక్రమంలో ఆకుల మహేష్ కుమార్, డాక్టర్ రవీందర్‌గౌడ్, నర్సింగరావు, సుమన్ తదితరులు


నల్లగుట్ట గైదీన్ బాగ్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ అతెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు


అయోధ్య పూజలను లైవ్‌గా చూపేందుకు సనత్‌నగర్‌లోని తులసినగర్‌లో ఏర్పాటు చేసిన స్క్రీన్


పికెట్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ట్రస్టీ ఫౌండర్ అండాళమ్మ, ఆలయ ఈఓ సత్యనారాయణ నాయుడు, ఆలయ ప్రతినిధులు


మేడిబావిలో అధికారులతో సమస్యలపై చర్చిస్తున్న కార్పొరేటర్ హేమ

కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన

బౌద్ధనగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్లో బ్రాహ్మణ బస్తీ, మేడిబావిలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి పర్యటించారు. రూ.85లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు త్వరితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజాసమస్యలపై కార్పొరేటర్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠ

పద్మారావునగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని బీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం బోలక్‌పూర్ లోని మల్లికార్జునస్వామి ఆలయంలో దాత వెంకటేశ్ సహకారంతో రూ.5లక్షలతో ఏర్పాటు చేయనున్న నవగ్రహ ప్రతిష్ఠకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పవన్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


నవగ్రహ ప్రతిష్ఠకు హాజరైన గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు

రోడ్లపై నిర్మాణ వ్యర్థాలను పడేస్తే జరిమానా తప్పదు

- జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్

సికింద్రాబాద్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలను, మట్టికుప్పలను పడేస్తే జరిమానా తప్పదని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ హెచ్చరించారు. సోమవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో సికింద్రాబాద్, బేగంపేట్, ముషీరాబాద్, మల్కాజిగిరి సర్కిళ్ల అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇళ్లు, భవనాల నిర్మాణం సమయంలో వ్యర్థాలను, మట్టికుప్పలు, రాళ్లను రోడ్లపై, రోడ్లపక్కన పడేయడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన చెప్పారు. వాటిని తొలగించడం సాధ్యం కాని పక్షంలో 1800 203 00 33 నెంబర్(రాంకీ టోల్‌ఫ్రీ)కి ఫోన్ చేసి, టన్నుకు 408 రూపాయలు చెల్లిస్తే సిబ్బంది వచ్చి, తరలిస్తారని ఆయన వివరించారు. వివిధ సర్కిళ్ల అసిస్టెంట్ హెల్తాఫీసర్లు డాక్టర్ మైత్రేయి, డాక్టర్ జ్యోతిబాయి, డాక్టర్ వెంకటరమణ, డీఈఈలు మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ రవికిరణ్

ప్రత్యాంగిర మహాయాగంతో లోక కల్యాణం

- సిద్ధేశ్వరానంద భారతీ మహా స్వామి

కవాడిగూడ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : కోటి ప్రత్యాంగిర మహాయాగంతో లోక కల్యాణం జరుగుతుందని, నవగ్రహాల కల్యాణంతో అన్ని రకాల అరిష్టాలు తొలగి భక్తులకు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి పేర్కొన్నారు. అయోధ్య శ్రీరామమందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరామజపం ఆలపించాలని సూచించారు. ఎన్‌టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి ప్రత్యాంగిర మహాయాగం రెండో రోజు సోమవారం నవగ్రహాల కల్యాణం, హోమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రమ్యానంద భారతి స్వామి, పీఠం కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.



మహాయాగంలో మాట్లాడుతున్న సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి


కోటి ప్రత్యాంగిర మహాయాగంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు


గవర్నర్ తమిళిసైకి చెక్కును అందజేస్తున్న హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్

తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం

అఫ్జల్‌గంజ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి హైదరాబాద్ సర్కిల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ రూ.34,16,750 విరాళాలు అందించారు. ఈ చెక్కును సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేశ్‌కుమార్, డీజీఎం జితేంద్రకుమార్‌శర్మ, లెఫ్టినెంట్ కమాండర్ అతుల్య ఆనంద్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్ మాట్లాడుతూ.. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా తాము ఈ విరాళాన్ని యుద్ధ వీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువుల సంక్షేమానికి అందజేశామన్నారు.

రైలు నుంచి జారి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ : రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారి పడి గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ రైల్వే ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం జెమ్స్ స్ట్రీట్ - సంజీవయ్య పార్కు మధ్య చిన్నపాటి బ్రిడ్జి వద్ద బురదలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉండన్న సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు నాలుగు రోజుల క్రితం ఈ ఘటన జరిగి ఉండవచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. రైలులో ప్రయాణం చేసే సమయంలో గుర్తు తెలియని ప్రయాణికుడు కింద పడిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడు నలుపు రంగు పాయింట్, టీషర్టు ధరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి ఆచూకి తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364